ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/11/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 08.02.2025 (శనివారం) నుండి 12.02.2025 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 22 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 21 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

<u>వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు</u>

- **ఫిబ్రవరి రెండవ పక్షం వరకు నువ్వులు, పొద్దుతిరుగుడు, సజ్జ పంటలను నీటి పారుదల క్రింద విత్తుటకు అనుకూలం.**
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.

వరి

- వరిలో సుడిదోమ గమనించడమైనది. ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు, ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ @ 1.5గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో పాముపొడ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 1 మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 2 మి.లీ. వాలిడామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో ఆకుముడత ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుల కొనలనుండి క్రింది వైపుకు ఎండినట్లయితే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులుగా గమనించవలెను. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కాండం తొలుచు పురుగు సోకుటకు అనుకూలం. నివారణకు వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి. ముందు నివారణ చర్యలలో భాగంగా వరి నాటిన 15రోజులకు ఎకరానికి 10కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ప్రధాన పొలంలో చల్లుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగుతో పాటు ఉల్లికోడును కూడా నివారించవచ్చు .
- సల్ఫైడ్ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరగట్టి మళ్లీ నీరివ్వాలి.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో జింక్ దాతువు లోపం ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**

## మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు (అధిక ఉష్ణోగ్రతలు మరియు భూమిలో ఎక్కువ తేమ) మొక్కజొన్నలో పాము పొడ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
    - తెగులు ఆశించిన క్రింది భాగంలోని (1లేదా 2) ఆకులను తీసివేయాలి
    - 1మి.లీ. ప్రోపికనజోల్ లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 2మి.లీ. వాలిడామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో గులాబి రంగు కాండం తొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 15 రోజుల వయస్సుగల పైరుకు 0.3మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. 25-30 రోజుల పైరులో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరానికి 3కిలోల చొప్పున ఆకు సుడులలో వేయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
    - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
    - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

రబి కంది

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో తామర పురుగులు / నల్ల తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.2గ్రా. ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో శనగపచ్చ పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**
    - **శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.**
    - **శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.**
    - **పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.**
    - **ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో మారుక మచ్చల పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

శనగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయడంతో పాటు పైపాటుగా 13-0-45@5గ్రా. పోషకాలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- భూమిలో తేమ తగ్గినప్పుడు లేదా బెట్ట పరిస్థితులలో పంట పూత మరియు కాయ దశలో రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ తెగులు గమనించడమైనది. నివారణకు, అవకాశం ఉన్న చోట తేలికపాటి తడి ఇవ్వవలెను.

వేరుశనగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0 మి.లీ. టెబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో తుప్పు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 2గ్రా. మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ప్రొద్దుతిరుగుడు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రొద్దుతిరుగుడు పంటలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2మి.లీ. డైమిథోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కుసుమ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నవంబర్ మాసంలో విత్తుకున్న కుసుమ పంటలో పెనుబంక ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కుసుమ పంటలో శనగపచ్చ పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.4గ్రా. ఏమమేక్ టిన్ బెంజోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు వలన పెసర మరియు మినుము పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగి పల్లాకు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
    - **ముందు జాగ్రత్త చర్యగా ఎకరానికి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి.**
    - **ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుములో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నది. పురుగు గమనించినట్లయితే నివారణకు, 2.5 మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ లేదా 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుము పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.5 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

## వంగ

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్.

## మిరప

- మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత) తెగులు గమనించడమైనది. నివారణకు

- ○ వ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి
- ○ పొలం లో కలుపు మొక్కలను నివారించాలి.
- ○ పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
- ○ నివారణకు 1.5 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ లేదా 1.0 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ + ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. దీని నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సిం లేదా 1 గ్రా. డైఫెన్ థయురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు **మిరపలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు** ఆశించుటకు అనుకూలం. **నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మందును లీటరు నీటికి 10-15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**

టమాట

- ప్రస్తుత పరిస్థితులలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడం వలన తామర పురుగుల ఉద్భతి పెరిగి టమాట స్పాటేడ్ విల్ట్ వైరస్ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. తామరపురుగుల నివారణకు 2మి.లీ. డైమిథోయెట్ లేదా 2మి.లీ. మిథైల్ డెమటాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో ఆకుమాడు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3గ్రా. మ్యాంకోజేబ్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో పచ్చదోమ మరియు తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.0మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాటలో సూది పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తీగజాతి కూరగాయలు

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీగజాతి కూరగాయల పంటలలో పండు ఈగ ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. మలాథియాన్ లేదా 2మి.లీ ప్రొఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

నిమ్మ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నిమ్మలో గజ్జి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2మి.లీ. డైమిథోఏట్ లేదా 0.5మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.5గ్రా. థయోమిథాక్సాం మందును లీటరు నీటికి కలిపి వారం రోజులలో రెండు సార్లు పిచికారి చేయాలి.

మామిడి

- మామిడి పిందె గోళీకాయ పరిమాణ దశలో ఒక తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా కాయ బాగా పెరుగుతుంది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో తేనెమంచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - తోట చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.
  - ఎకరాకి 40 పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలి.
  - పూమొగ్గ దశలో ఒకసారి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3మి.లీ. + అజాడిరక్టిన్ 1500పి.పి.యం @ 5మి.లీ. + హెక్సాకోనజోల్ @ 2మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- మామిడిలో పూత మరియు కాయ బాగా రావడానికి మరియు రాలకుండా నివారణకు చేయవల్సిన యాజమాన్య పద్ధతులు.
  - మోనో పొటసియం ఫోస్ఫేట్ (00-52-34)@ 5 గ్రా.+ ఫార్ములా -4 @ 2గ్రా + ప్లానోఫిక్స్ @ 0.1మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
  - పూత అంతా ఒకేసారి వచ్చాకే నీటి తడులు ఇవ్వాలి
  - పరగా సంపర్కం జరిగేటప్పుడు పురుగు మందులు వాడకూడదు.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.



Bulletin No. XXXVI/11/2025


# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 08.02.2025(Saturday) TO 12.02.2025 (Wednesday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 32°C to 37°C and 16°C to 22°C respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, dry weather may prevail over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 32°C to 36°C and 16°C to 21°C respectively.

## Weather based Agromet Advisories

- Farmers can take up sowing of Sesamum, Sunflower and Bajra crop up to 2nd fortnight of February under assured irrigation.
- Farmers are advised to keep the paddy field bunds clean, in order to avoid Stem Borer and Blast disease during the crop season as the weeds act as alternate hosts.
-

**Paddy**

- Incidence of BPH is noticed in Rice. To control spray Acephate + Imidachloprid @ 1.5 g per liter of water if incidence is less.
- Prevailing weather conditions are congenial for the incidence of Sheath Blight in Rice. To control spray Hexaconazole @ 2ml or Propiconazole @ 1 ml or Validamycin @ 2 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Leaf Folder in Rice. To control, spray Cartap Hydrochloride @ 2 g or Chlorantriniliprole @ 0.4 ml or Flubendiamide @ 0.1 ml per litre of water.
- Incidence of BLB is noticed in rice.
  - If the leaf tips are started drying from top to bottom indicates the incidence of BLB.
  - Advised not to apply nitrogen fertilizers temporarily and drain out the water from the fields also.
  - Advised to spray Plantomycin @ 0.2 g + Copper Oxy Chloride @ 3 g or Agrimycin 0.4g + Copper Oxy Chloride 3 g per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.5 g or Isoprothiolane @ 0.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of stem borer in rice. To control, apply Carbofuran 3G @ 1 kg/200 sq.m (5 cents) to rice nurseries one week before pulling nursery. As a preventive measure advised to apply 10 kg of Carbofuran 3G granules at 15 days after transplanting in the main field to control Stem Borer and Gall Midge.
- To reduce the adverse effect of Sulphide Injury in rice, drain out the water from fields, then field should be dried till it gets thin hairline cracks and irrigate the field again.
- Prevailing weather conditions are congenial for the incidence of Zinc Deficiency in Rice. To control, spray Zinc Sulphate @ 2 g per liter of water twice at weekly interval.

## Maize

- Prevailing weather conditions are congenial for the incidence of Pink Stem Borer in Maize. To control spray Chlorantriniliprole @ 0.3 ml per liter of water to the 15 days old crop. If incidence is observed in 25-30 old crop apply Carbofuran 3G @ 3kg per acre in the whorls.
- Incidence of Fall Army Worm is observed in maize. To control,
  - Spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
  - Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.
- Prevailing weather conditions are congenial for the incidence of Sheath Blight in Maize due to high temperature coupled with excess moisture in the soil. To control,
  - Remove the affected basal leaves( 1 or 2)
  - Spray Propiconazole @ 1 ml or Hexaconazole @ 2 ml or Validamycin @ 2 ml per liter of water.

## Rabi Redgram

- Prevailing weather conditions are congenial for the incidence of Thrips and Black Thrips in Redgram. To control, spray Fipronil @ 0.2g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Helicoverpa in Redgram. To control Helicoverpa in Redgram, adopt the following measures
  - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
  - Arrange 4 pheromone traps per acre to monitor the pest
  - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae
  - At initial stages advised to spray Acephate @ 1.5 g or Quinalphos @ 2 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Maruca in Redgram. To control, Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.

## Bengalgram

- Prevailing weather conditions are congenial for the incidence of Wilt in Bengalgram. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3g per liter of water and spraying of 13-0-45 @ 5g per liter of water.
- Incidence of Rizoctonia root rot may observe under moisture stress conditions. In some places incidence was noticed. To control give light irrigation if water is available.

## Groundnut

- Prevailing weather conditions are congenial for the incidence of Tikka Leafspot in groundnut. To control, spray Tebuconazole @ 1.0 ml or Chlorothalonil @ 2.0 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Rust in Groundnut. To control, spray Chlorothalonil @ 2 g or Mancozeb @ 2g per liter of water.

## Sunflower

- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in sunflower. To control, spray Dimethoate @ 2 ml per liter of water.

## Safflower

- Prevailing weather conditions are congenial for the incidence of Aphids in November sown crop. To control spray Acetamiprid @ 0.2g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Helicoverpa in Safflower. To control, spray Emamectin Benzoate @ 0.4g per liter of water.

## Greengram and Blackgram

- Prevailing dry weather conditions are congenial for the incidence of Sucking Pests in Greengram and Blackgram. To control,
  - As a preventive measure install yellow sticky traps @ 10 per acre.
  - If incidence is more spray Fipronil @ 2 ml or Acephate @ 1.5g per liter of water to avoid the spread of the YVM.
- Prevailing weather conditions are congenial for the incidence of Maruca. If noticed, to control spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew in Greengram and Blackgram. To control, spray Myclobutanil @ 0.5g or Carbendazim @ 1 g per liter of water twice at 10-15 days interval.

## Brinjal

- To control shoot and fruit borer install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

## Chillies

- Incidence of Gemini virus is noticed in chillies. To control
  - Advised to uproot the affected plants.
  - Advised to remove the weeds in and around the fields.
  - Arrange yellow sticky traps 8-10 per acre.
  - Advised to spray Pyriproxyfen @ 1.5 ml or Pyriproxyfen + Fenpropathrin @ 1.0 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Coneophora stem rot in Chillies. To control, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Bacterial Leaf Spot disease in Chillies. To control, spray Copper-Oxy-Chloride @ 3g + Streptocycline @ 0.1 g per liter of water twice at 10-15 days interval.

## Tomato

- Prevailing dry weather conditions are congenial for the incidence of Tomato Spotted Wilt Virus in Tomato. To control, uproot the affect plants and control Thrips by spraying Dimethoate @ 2 ml or Methyl Demeton @ 2 ml per liter of water.

- Prevailing weather conditions are congenial for the incidence of Late / Early Blight in tomato. To control, spray Mancozeb @ 3g or Propiconazole @ 1ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Jassids and Thrips in Tomato. To control, spray Fipronil @ 2ml or Acephate @ 1.5 g per liter of water.
- Incidence of Pin Worm is noticed in Tomato. To control, spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

**Cucurbits**

- Prevailing weather conditions are congenial for the incidence of fruit fly in Cucurbits. To control, spray Malathion @ 2ml or Profenophos @ 2ml per liter of water.

**Lemon**

- Prevailing weather conditions are congenial for the incidence of Citrus Canker in Lemon. To control, spray Dimethoate @ 2ml or Imidachloprid @ 0.5ml or Thiamethoxam @ 0.5g per liter of water twice at 1week interval.

**Mango**

- Advise to give light irrigation to the orchards with marble size fruits to increase the fruit size.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Mango. To control, spray Fipronil @ 2 ml or Acephate @ 1.5 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Hoppers in Mango. To control,
    - Remove the weeds and keep the orchards clean
    - Install 40 yellower sticky traps per acre
    - Spray Imidachloprid @ 0.3 ml + Azadirachtin 1500 PPM @ 5ml + Hexaconazole @ 2 ml per liter of water at flowering stage.
- Management practice for better flowering and better flower and fruit retentionin Mango.
    - Spray Mono Potassium Phosphate (00-52-34) @ 5 g + Formula - 4 @ 2 g + Planofix @ 0.1 ml per liter of water.
    - Irrigate the orchard until synchronous flowering.
    - Avoid pesticide spray during pollination.

Principal Scientist (Agro) & Head